# ఆల్ యూనియన్స్ & అసోసియేషన్స్ ఆఫ్ బి ఎస్ ఎస్ ఎల్

# ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ , విజయవాడ

సర్క్యులర్ తేదీ 26.10.2018

## వేతన సవరణ, తదితర సమస్యలపై మంత్రిగారు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాట కార్యక్రమాలను జయప్రదం చేయండి-ఏ యు ఏ బి పిలుపు

8.10.2018న ఢిల్లీలో జరిగిన ఏ యు ఏ బి (ఆల్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ ఆఫ్ బిఎస్ఎన్ఎల్) సమావేశమై వేతన సవరణ,తదితర సమస్యల పై 24.2.2018న మంత్రిగారు ఇచ్చిన హామీల అమలుపై సమీక్షించింది. 8 నెలలయినా ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు కాబట్టి ఈ క్రింది డిమాండ్స్ కోసం ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది.

డిమాండ్స్

1. **బి ఎస్ ఎస్ ఎల్ ఉద్యోగులకు థర్డ్ పే రివిజన్**
2. **బి ఎస్ ఎస్ ఎల్ చెల్లించే పెన్షన్ కంట్రిబ్యుషన్ విషయం లో ప్రభుత్వ రూల్స్ అమలు చేయాలి.**
3. **బి ఎస్ ఎస్ ఎల్ మేనేజిమెంటు సమర్పించిన ప్రతిపాదనలకు అనుగుణముగా బి ఎస్ ఎస్ ఎల్ కు 4 జి స్పెక్ట్రమ్ కేటాయించాలి.**
4. **బిఎస్ఎస్ఎల్ పెన్షనర్సుకు పెన్షన్ రివిజన్**
5. **2వ పే రివిజన్ లో వదిలి వేయబడిన సమస్యలు పరిష్కరించాలి**

కార్యక్రమాలు

1. **29.10.2018 న సర్కిల్/జిల్లా స్థాయిలలో ప్రెస్ మీట్స్**
2. **30.10.2018 న సి హెచ్ క్యూ/సర్కిల్/జిల్లా స్థాయిలలో ధర్నాలు**
3. **14.11.2018 న సర్కిల్/జిల్లా స్థాయిలలో ర్యాలీ లు**

**30.11.2018 లోగా ఈ సమస్యలు పరిష్కరించక పోతే సమ్మె చేయాలి. తగు సమయం లో సమ్మె తేదీ నిర్ణయించ బడుతుంది.**

24.2.2018న ఏ యు ఏ బి నాయకులతో జరిగిన సమావేశం లో కమ్యూనికేషన్సు శాఖ సహాయ మంత్రి శ్రీ మనోజ్ సింహ్ గారు వేతన సవరణ తదితర డిమాండ్స్ పై ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు కాలేదు. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన సవరణ విషయము లో 3వ పిఆర్సి విధించిన "ఆర్థిక స్థోమత" నిబంధననుండి మింహాయింపును కోరుతూ ఒక కేబినెట్ నోట్ తయారు చేసి కేంద్ర మంత్రి వర్గ ఆమోదానికి పంపిస్తామని ఈ సమావేశం లో మంత్రి గారు హామీ యిచ్చారు.

బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు చేసిన ప్రతిపాదనకి అనుగుణముగా 4జి స్పెక్ట్రమ్ ను బిఎస్ఎన్ఎల్ కు త్వరలో కేటాయిస్తామని హామీ యిచ్చారు. పార్లమెంటు లో కూడా ఇదే విధముగా ప్రకటించారు.

పెన్షన్ కంట్రిబ్యూషన్ ను పే స్కేలు మ్యాగ్జిమం పై కాకుండా బేసిక్ పే పై మాత్రమే చెల్లించేందుకు ప్రభుత్వము ఆర్డర్సు ఇచ్చింది కాబట్టి బిఎస్ఎన్ఎల్ కు కూడా ఇదే రూల్ ను వర్తింపజేయాలని మంత్రిగారు ఈ సమావేశం లో డిఓటి సెక్రెటరీని ఆదేశించారు.

బిఎస్ఎన్ఎల్ లో విలీనమయిన ఉద్యోగులకు పెన్షన్ రివిజన్ చేయాలనే డిమాండ్ కు కూడా మంత్రి గారు సానుకూలముగా స్పందించారు.

కానీ "ఆర్థిక స్థోమత" నిబంధననుండి బిఎస్ఎన్ఎల్ ను మినహాయించి వేతన సవరణ కు అనుమతించాలని కోరుతూ కేబినెట్ కు పంపించాల్సిన "కేబినెట్ నోట్" ను మంత్రిగారు హామీ యిచ్చి 8 నెలలయినప్పటికి డిఓటి ఇంతవరకూ తయారు చేయలేదు. ఈ కేబినెట్ నోట్ తయారు చేసిన తరువాత కూడా దానిని ఇతర మంత్రిత్వ శాఖల కు పంపి వాటితో సంప్రదించాలి. ఇందుకు మరి కొన్ని నెలల సమయం అవుతుంది.

కేబినెట్ నోట్ తయారు చేయటం లో డిఓటి చేస్తున్న జాప్యం వలన ఉద్యోగులకు వేతన సవరణ నిరాకరించినట్లవుతున్నది. ఫిబ్రవరి/ మార్చి 2019 లో పార్లమెంటు ఎన్నికలు ప్రకటించే అవకాశం వుంది.అ తరువాత ఆర్థిక స్థోమత నిబంధన నుండి మినహాయించి బిఎస్ఎన్ఎల్ లో వేతన సవరణకు కేబినెట్ అనుమతించే అవకాశం రోజు రోజుకి తగ్గుతుంది.

బిఎస్ఎన్ఎల్ ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపించి వేతన సవరణ మరియు హెచ్ఆర్ఏ సవరణలను నిరాకరించటం అసమంజసమేగాక తప్పుదారి పట్టించేదిగా వున్నది. రిలయెన్స్ జియో వచ్చి వినాశకర ధరల విధానాన్ని అమలుచేసినందున టెలికాం మార్కెట్ మొత్తముగా విచ్ఛిన్నమయింది. బడా టెలికాం కంపెనీలయిన ఎయిర్టెల్, వొడాఫోన్, ఇడియా లు కూడా నష్టాల పాలయ్యాయి. ఇంతేగాక భారీ ఋణ భారం తో సతమతమవుతున్నాయి. కానీ బిఎస్ఎన్ఎల్ అప్పులు చాలా తక్కువగా వున్నాయి. 2017 లో మొబైల్ వినియోగదారుల పెరుగుదల రేటు విషయం లో ఎయిర్టెల్, వోడాఫోన్, ఐడియా ల కన్నా బిఎస్ఎన్ఎల్ ఎక్కువ సాధించింది. టిఆర్ఏఐ నివేదిక

ప్రకారం 2017 లో ఏజీఆర్ ( అడ్జస్టెడ్ గ్రాస్ రెవెన్యూ= సర్దుబాటు చేయబడిన స్థూల ఆదాయం) పెరుగుదల సాధించినవి రిలయన్స్ జియో మరియు బి ఎస్ ఎన్ ఎల్ లు మాత్రమే. ఏప్రిల్ 2018 నుండి జూన్ 2018 త్రైమాసికం లో అంతకి ముందు గల త్రైమాసికం తో పోలిస్తే ఏజీఆర్ విషయం లో 6.8 శాతం పెరుగుదలను బిఎస్ఎన్ఎల్ సాధించింది.

బిఎస్ఎన్ఎల్ మునిగే పడవ కాదు. టెలికాం సేవల రేట్లు నిరంతరం తగ్గుతూ వుండటం సాధ్యం కాదని, 2019 ఏప్రిల్ నుండి పెరుగుతాయని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు. కాబట్టి బిఎస్ఎన్ఎల్ ఆర్థిక సంక్షోభం తాత్కాలికమే. రేట్ల పెరుగుదల తో పాటు బిఎస్ఎన్ఎల ఆదాయం కూడా పెరుగుతుంది. రిలయెన్స్ జియో వలన మార్కెట్ విచ్ఛిన్నం ఆగిపోతే బిఎస్ఎన్ఎల్ ఆర్థిక పరిస్థితి మెరుగు పడటం మొదలవుతుంది.

బిఎస్ఎన్ఎల్ కు 4జి స్పెక్ట్రమ్ కేటాయింపు ఆలస్యం అయిన కొద్దీ బిఎస్ఎన్ఎల్ ఆర్థిక ఆరోగ్యం పై దాని ప్రభావం తీవ్రమవుతుంది. 4జి స్పెక్ట్రమ్ కేటాయింపు లో జరుగుతున్న జాప్యం, డిఓటి అందుకు సుముఖముగా లేదని తెలియజేస్తున్నది.

పెన్షన్ కంట్రిబ్యూషన్ విషయం లో ప్రభుత్వ ఆర్డరును అమలు చేయాలని మంత్రిగారు స్పష్టముగా చెప్పినా అమలు చేయకుండా డి ఓ టి చేస్తున్న జాప్యం ఆమోద యోగ్యం కాదు.

పెన్షన్ రివిజన్ ను వేతన సవరణ తో డిఓటి ముడి పెట్టటం సమంజసం కాదు. సిసిఎస్ పెన్షన్ రూల్సు ప్రకారం పెన్షన్ తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ చేసిన ప్రభుత్వము అదే రూల్ ప్రకారం పెన్షన్ తీసుకుంటున్న బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ నిరాకరించటం సమంజసం కాదు. కాబట్టి బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన జరిగే వరకూ ఆగకుండా పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ చేయాలి.

బి ఎస్ ఎన్ ఎల్ లో రిక్రూటయిన వారికి 30 శాతం సూపర్ యన్యువేషన్ బెనెఫిట్సు ఇవ్వాలని సెకండ్ పి ఆర్ సి ఇచ్చిన సిఫార్సును ఆమోదించి డి పి ఈ ఆర్డర్సును ఇచ్చింది. థర్డ్ పిఆర్సి కూడా దీనిని కొనసాగించాలని సిఫార్సు చేసింది. ఈ సిఫారసును కూడా డి పి ఈ ఆమోదించింది. బేసిక్ పే మరియు డి ఏ ల పై 30 శాతం వరకూ సూపర్ యాన్యువేషన్ బెనిఫిట్సును ఇవ్వాలని ఆర్డర్సు ఇచ్చింది. కానీ బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు ఇప్పటికి 21 శాతం ఇచ్చింది. మరో 2 శాతం ఇచ్చేందుకు అంగీకరించింది. మిగతా 7 శాతం కూడా ఇవ్వాలి.

మంత్రిగారి హామీలను డిఓటి అమలు చేయకపోగా డిఓటి సెక్రెటరీని కలిసి ఈ హామీల ఆమలు పై చర్చించేందుకు ఏ యుఏబి నాయకులను అనుమతించాలని అనేక సార్లు విజ్ఞప్తి చేసినా డిఓటి సెక్రెటరీ నుండి స్పందన లేదు. 24.2.2018 సమావేశం లో ఇచ్చిన హామీల ఆమలు పై డిఓటి సెక్రెటరీతో ఏయు ఏబి నాయకులు చర్చించ వచ్చని మంత్రి గారు చెప్పినా డి ఓ టి సెక్రెటరీ అందుకు సుముఖముగా లేరు.

ఈ పరిస్థితిలో ఏయుఏబి నాయకత్వములో ఇప్పటికే 11.7.2018 న ప్రదర్శనలు, 24,25,26 జూలై 2018న రిలే నిరాహార దీక్షలు అమలు జరిగాయి. 1.8.2018న ఏ యు ఏ బి ప్రతినిధులు పార్లమెంటు లో మంత్రిగారిని కలిసి చర్చించారు. ఇచ్చిన వాగ్దానాలు ఆమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమయిన ఈ సమస్యల పై మంత్రిగారు ఇచ్చిన హామీలన అమలును శాంతియుతముగా పరిష్కరించుకునేందుకు ఏయుఏబి నాయకత్వము ఎన్ని సార్లు ప్రయత్నించినా డిఓటి సృష్టిస్తున్న ఆటంకాలవలన ఏ సమస్య పైన కూడా ముందుకు పోవటం సాధ్యం కాలేదు.

ఈ పరిస్థితిలో ఢిల్లీ లో 8.10.2018న జరిగిన ఏయుఏబి సమావేశం పై ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఇంతేగాక సెక్రెటరీ డిఓటి మరియు సిఎండి బిఎస్ఎన్ఎల్ లకు ఈ ఆందోళనలను నిర్వాహిస్తామని తెలియజేస్తూ నోటీసులిచ్చింది. 30.11.2018 లోగా వాగ్దానాలను అమలు చేయక పోతే సమ్మెకి దిగుతామని ఈ నోటీసులో తెలియజేసింది.

కాబట్టి 29.10.2018న ప్రెస్ మీట్సును, 30.10.2018న ధర్నాలను, నవంబరు 14న ర్యాలీలను మన సర్కిల్ లో అన్ని జిల్లాలో భారీ స్థాయిలో అమలు చేయాలని, ఆ తరువాత అవసరమైతే సమ్మె కి సంసిద్ధముగా వుండాలని నిజ్ఞప్తి చేస్తున్నాము. ఇందుకోసం వెంటనే జిల్లా ఏ యు ఏ బి సమావేవశాలు జరిపి పై కార్యక్రమాలను భారీ స్థాయిలో అమలు చేసేందుకు తగిన ప్రణాళికను రూపొందించాలని ఏ యు ఏ బి యూనియన్ల/అసోసియేషన్ల జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

*అభినందనలతో*

| | | |
|---|---|---|
| P. Asokababu<br>C.S BSNLEU | (A.NAGENDRA BABU)<br>ACS NFTE BSNL AP | (J.U.M.RAO)<br>CS, SNEA AP |
| 26/10/18<br>(A.KOTESWARA RAO)<br>CS AIBSNLEA AP Circle VJ | (D.VENUGOPALARAO)<br>C.S. AIGETOA AP Circle | C.S. ATM-BSNL |